హక్కులు సాధించే వరకు పోరాటం

కాచిగూడ,ఏప్రిల్ 25: బీసీలకు రాజ్యాంగ హక్కులను కల్పించే వరకు పోరాటం ఆగదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. గురువారం కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించి, రిజర్వేషన్లను 25 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్రం బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి, క్రీమిలేయర్‌ను రద్దు చేయాలని పేర్కొన్నారు. బీసీల సమస్యలపై త్వరలో జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఉద్యమాలను చేపట్టనున్నట్లు హెచ్చరించారు.

టీఎంహెచ్‌ఈయూ కార్యాలయం ప్రారంభం

టీఎంహెచ్‌ఈయూ కార్యాలయాన్ని రాష్ట్ర అధ్యక్షుడు రాబర్ట్ బ్రూస్‌తో కలిసి ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్ డా.కె.శంకర్

అంబర్‌పేట : నల్లకుంటలోని ఫీవర్ ఆసుపత్రిలో గురువారం తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయాన్ని యూనియన్ ప్రధాన కార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో పునః ప్రారంభించారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.కె.శంకర్ ముఖ్య అతిథిగా హాజరై హాస్పిటల్ ఆర్ఎంఓ డా.జయలక్ష్మి, డాక్టర్ చంద్రశేఖర్, ఏఓ మోహన్‌దాస్, టీఎంహెచ్‌ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు రాబర్ట్ బ్రూస్‌తో కలిసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఫీవర్ హాస్పిటల్ బ్రాంచ్ అధ్యక్షురాలు లావణ్య, జనరల్ సెక్రటరీ రాజ్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ పద్మజ, జనార్దన్, జాయింట్ సెక్రటరీ సంతోష్, సత్యనారాయణ, ఏఐటీయూసీ యూనియన్ ప్రెసిడెంట్ ఖమ్రూద్దీన్, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పద్మారావుగౌడ్ గెలుపు ఖాయం

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట బాపూనగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, ఏప్రిల్ 2: పేదల జీవితాల్లో బీఆర్ఎస్ పార్టీ వెలుగులు నింపిందని, సీఎం కేసీఆర్ అమలు చేసిన పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. గురువారం అంబర్ పేట డివిజన్ బాపూనగర్, చెన్నారెడ్డి నగ ర్‌తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ విజయ్ కుమార్‌గౌడ్, ఆ పార్టీ బీఆర్ఎస్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్ తదితరులతో పాటు వందలాది గులాబీ శ్రేణులతో కలసి ఆయన సికింద్రాబాద్ లోకసభ బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావుకు మద్దతుగా ముమ్మర ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తే పద్మారావు గెలుపు ఖాయమని ఆయన తెలిపారు. కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయ్యాలని అభ్యర్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

భారీ మెజారిటీతో గెలిపించాలి

ముషీరాబాద్/ చిక్కడపల్లి, ఏప్రిల్ 25: ప్రజల కోసం పనిచేసే బీఆర్ఎస్ పార్టీని పార్లమెంటు ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ యూత్ విభాగం నేత ముఠా జయసింహ కోరారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన అడిక్‌మెట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి పార్లమెంటు అభ్యర్థి పద్మారావు గౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా వ్యవహరించిన పద్మారావు గౌడ్‌ను ఎంపీగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్, కొండపల్లి మాధవ్, నేత శ్రీనివాస్, ప్రవీణ్, సత్యనారాయణ, నాగులు, శ్రీ ధర్ రెడ్డి, చాణక్యరెడ్డి, దీన్‌దయాల్‌రెడ్డి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ ప్రచారం చేస్తున్న ముఠా జయసింహ

విద్యానగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న జయసింహ

చిక్కడపలిలో.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ముఠా జయసింహ అన్నారు. ఉన్న పథకాలను కూడా అమలు చేయడానికి ప్రభుత్వానికి చేత కావడం లేదని విమర్శించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు మద్దతుగా ముఠా జయసింహ గాంధీనగర్ డివిజన్ పార్థివాడ తదితర ప్రాంతాల్లో గురువారం ప్రచారం చేశారు. డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్, శ్రీకాంత్, పున్న సత్యనారాయణ, గడ్డమీది శ్రీనివాస్, రవిశంకర్ గుప్తా, రాజ్‌కుమార్, హన్మంతు, నవీన్, దేవయ్య, శ్రీధర్‌రెడ్డి,సుధాకర్, గణేశ్, సుజాత, భాస్కర్ పాల్గొన్నారు.

భోలక్‌పూర్‌లోని మహాత్మానగర్‌లో..

కవాడిగూడ: సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్‌ను అధిక మెజారిటీతో గెలిపిస్తామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముఠా జైసింహ అన్నారు. ఈ మేరకు గురువారం రాత్రి భోలక్‌పూర్‌లోని మహాత్మానగర్‌లో పద్మారావు గౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటా తిరిగి పాదయాత్ర నిర్వహించి ఓటర్లను కలిసి ఓట్లను అభ్యర్థించారు. .

పద్మశ్రీ శోభారాజ్‌కు ఆత్మీయ సత్కారం

పద్మశ్రీ శోభారాజ్, గాయకుడు మోహనకృష్ణలను సత్కరించిన నరసింహప్ప తదితరులు

ముషీరాబాద్, ఏప్రిల్ 25: రాగరాగిణి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో గురువారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో నిర్వహించిన అన్నమయ్య సంకీర్తనగానం పలువురిని అలరించింది. ఈ కార్యక్రమంలో ఆదాయ పన్నుల శాఖ విశ్రాంత అధికారి నరసింహప్ప ముఖ్య అతిథిగా పాల్గొని పద్మశ్రీ శోభారాజ్, గాయకుడు డీవీ మోహనకృష్ణలకు ఆత్మీయ సత్కారం నిర్వహించారు. గాయకురాలు హైమావతి భీమన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సత్యప్రసాద్, రాగరాగిణి సంస్థ నిర్వాహకులు సుబ్బలక్ష్మి, రమణకుమారి, హిమజ, శశిక్రాంతి తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ హైదరాబాద్ అభ్యర్థిగా కృష్ణ నామినేషన్

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 25 : బీఎస్పీ హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా తెలంగాణ ఉద్యమ కారుడు, సుప్రీం కోర్టు న్యాయవాది కేఎస్ కృష్ణ నామినేషన్ దాఖలు చేశారు. గురువారం ఆయన బీఎస్పీ హైదరాబాద్ ఇన్‌చార్జి పీవై గిరి, హైదరాబాద్ అధ్యక్షుడు అల్లోలా రమేశ్, ప్రధాన కార్య దర్శి బంగారి మానిక్ రావు, కార్యదర్శి నాగరాజ్, మహిళా కన్వీనర్ రమాదేవి, ముసరాంబాగ్ డివిజన్ అధ్యక్షుడు చిత్రం సురేందర్‌లతో కలిసి హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి నామినేషన్ పత్రాలను అందజేశారు.

డివిజన్‌ను అన్నివిధాలా అభివృద్ధి చేస్తా..

సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ ఉమా యాదవ్ తదితరులు

కాచిగూడ,ఏప్రిల్ 25: రాజకీయాలకు అతీతంగా డివిజన్‌ను అభివృద్ధి చేస్తానని కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్ అన్నారు. డివిజన్‌లోని నింబోలిఅడ్డా లాల్ బహదూర్ స్కూల్ ప్రాంతంలో గురువారం పాదయాత్ర నిర్వహించి నీటి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలంలో నీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కన్నె రమేశ్ యాదవ్, మల్లికార్జున్, రమాదేవి, వెంకటేశ్,రవియాదవ్, రాము తదితరులు పాల్గొన్నారు.

నల్లకుంటలోని సెయింట్ మేరీ పాఠశాలలో గురువారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సర్టిఫికెట్లను పాఠశాల కరస్పాండెంట్ వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి, ఇన్‌చార్జి స్వరూప తదితరులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునంద, గౌతమి, తబసం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.
– అంబర్‌పేట, ఏప్రిల్ 25

నాట్య మహోత్సవం గోడపత్రిక ఆవిష్కరణ

నాట్య మహోత్సవం గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న దైవజ్ఞశర్మ,డా.ఇ.ఎస్.ఎస్ నారాయణ

రవీంద్రభారతి,ఏప్రిల్ 25: ప్రపంచ నృత్య దినోత్సవం(వరల్డ్‌డ్యాన్స్‌డే) సందర్భాన్ని పురస్కరించుకొని ఈ నెల 28వ తేదీన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆల్‌ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ, స్ఫూర్తి మ్యూజిక్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నాట్య మహోత్సవం-2024 కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆల్‌ది బెస్ట్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు డా.ఇ.ఎస్. ఎస్ నారాయణ మాస్టారు తెలిపారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నాట్య మహోత్సవం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా సంఖ్యాశాస్త్ర నిపుణులు దైవజ్ఞశర్మ, కేంద్ర సెన్సార్ ఫిలిం బోర్డు సభ్యులు నాట్య గురువు సురభి శారద, కృష్ణాదిశేషు, సూర్యతేజ విచ్చేశారు.

క్వాన్కిటో చాంపియన్‌షిప్‌లో సత్తాచాటిన విద్యార్థులు

విజేతలకు అభినందిస్తున్న డాక్టర్ కె.కృష్ణ

చిక్కడపల్లి, ఏప్రిల్ 25: ఉస్మానియా యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ క్వాన్కిటో మెన్ చాంపియన్‌షిప్‌ను బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ అంబేద్కర్ కళాశాల విద్యార్థులు దక్కించుకున్నారు. జేబీఎల్ అకాడమీ నిర్వహించిన పోటీల్లో జంటనగరాల్లోని వివిధ కళాశాల విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్ కాలేజ్ సెక్రటరీ డాక్టర్ కె.కృష్ణ హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సోమేశ్వర రావు, బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.

కమాండెంట్ శేషగిరి అంత్యక్రియలు పూర్తి

నివాళులర్పిస్తున్న సీఐ సీతయ్య తదితరులు

చిక్కడపల్లి, ఏప్రిల్ 25 : సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ ఎం.వి.శేషగిరి గా విధి నిర్వహణలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో పూసకుప్పలోని అడవిలో సిబ్బందితో కలిసి కూంబింగ్‌కు వెళ్లి తిరిగి వచ్చే సమయంలో ప్రమాదశాత్తు తుపాకి పేలి మరణించారు. గురువారం ఉదయం ఎం.వి.శేషగిరి భౌతికకాయాన్ని హకీంపేటలోని సీఆర్‌పీ క్యాంపునకు తీసుకొచ్చారు. చిక్కడపల్లి స్ట్రీట్ నెంబర్-4 లోని ఆయన నివాసానికి తరలించి అధికార లాంఛనాలతో అంత్య క్రియలు నిర్వహించారు. సీఆర్‌పీఎఫ్ ఉన్నాతాధికారులతో పాటు చిక్కడపల్లి సీఐ సీతయ్య, ఎస్సైలు, ఇతర రాజకీయ నాయకులు తదితరులు శేషగిరి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

మోసపూరిత హామీలతో అధికారంలోకి కాంగ్రెస్

కవాడిగూడ, ఏప్రిల్ 25: కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి 5 నెలలు గడుస్తున్నా హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నదని కేంద్ర మంత్రి, సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కిషన్ రెడ్డి ఆరోపించారు. గురువారం రాత్రి కవాడిగూడ మెయిన్ రోడ్డులోని శ్రీ సంకట విమోచన హనుమాన్ దేవాలయంలో కార్పొరేటర్ గోడ్చల రచనశ్రీ, ముషీరాబాద్ నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి రమేశ్ రామ్‌లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిననంతరం ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. సికింద్రాబాద్ అధ్యక్షుడు శ్యామ్‌సుందర్ గౌడ్, బీజేపీ ఓబీసీ మోర్చా సలంద్రి శ్రీనివాస్ యాదవ్, ముషీరాబాద్ నియోజక వర్గం కో- కన్వీనర్ మహేశ్ కుమార్, మాజీ కార్పొరేటర్ రవీందర్, రాష్ట్ర నాయకుడు వెంకటేశ్, కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు మహేందర్ బాబు, ప్రధాన కార్యదర్శిలు ప్రభాకర్ గంగపుత్ర, కేశవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ మృతదేహం లభ్యం

మెహిదీపట్నం ఏప్రిల్ 25: గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైన సంఘటన లంగర్‌హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గురువారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..లంగర్ హౌస్ దర్గా సమీపంలో గుర్తు తెలియని మహిళ మృతి చెంది పడి ఉండగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు.

అజంతా రైల్లో స్నాచింగ్

కాచిగూడ,ఏప్రిల్ 25: అజంతా రైల్లో ప్రయాణిస్తున్న మహిళా మెడలోంచి గుర్తు తెలియని వ్యక్తులు పుస్తెలతాడును తస్కరించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లా రాంపల్లి ప్రాంతానికి చెందిన రఘురాం భార్య వీరమల్ల జ్యోతి నాగర్‌సోల్-కాచిగూడ అజంతా రైల్లో కాచిగూడకు వస్తుండగా మార్గమధ్యన పూర్ణ రైల్వేస్టేషన్ సమీపంలో బుధవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు బోగిలోకి వచ్చి జ్యోతి మెడలో ఉన్న 2.5 తులాల బంగారు పుస్తెలతాడును దొంగిలించుకుని పారిపోయారు. గురువారం జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, విచారణ నిమిత్తం నాందేడ్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ బీజీ ప్రసాద్‌రావు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో న్యూఎరా కళాశాల విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులకు అభినందనలు తెలుపుతున్న ప్రిన్సిపాల్ శ్రవణ్‌కుమార్

చిక్కడపల్లి, ఏప్రిల్ 25: ఇంటర్ ఫలితాల్లో చిక్కడపల్లి న్యూ ఎరా జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ గ్రూప్‌లో రక్షిత 466 మార్కులు, గౌతమ్ 465, బైపీసీలో తులసీ శైవీకి 429, జహబీయ రహీన్‌కు 247, ఎంఈసీ లో నికితకు 479, మమత కుమారికి 479కి, సీఈసీ గ్రూప్‌లో అంకిత కరణ్ 474, స్పందన 469 మార్కులు వచ్చాయని తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ గ్రూప్‌లో విద్యార్థిని మానసకు 963 మార్కులు, ధరణిప్రియకు 962 , బైపీసీలో భవాని 946, వర్షా జైన్‌కు 940, ఎంఈసీలో సంతోషికి 978, స్నేహ 949, సీఈసీ గ్రూప్‌లో నజిమ ఖలోన్‌కు 974 , రాజ్‌పురోహిత్ 949 మార్కులు సాధించారని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించారు.

సాహిత్య చైతన్యానికి సురవరం ప్రతాపరెడ్డి కృషి ఎనలేనిది

సురవరం ప్రతాప్‌రెడ్డి పంచవర్ధిత గ్రంథం ఆవిష్కరణ సభలో పాల్గొన్న వక్తలు

తెలుగు యూనివర్సిటీ, ఏప్రిల్ 25: తెలంగాణ ప్రాంతంలో సాహిత్య చైతన్యానికి, వైభవానికి పునాదులు వేసిన వారిలో అగ్రగణ్యుడు సురవరం ప్రతాప్ రెడ్డి అని తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం ప్రతాప రెడ్డి పంచవర్ధిత ముద్రణ గ్రంథం ఆవిష్కరణ సభ తెలంగాణ సారస్వత పరిషత్తులో గురువారం సాయంత్రం జరిగింది. ప్రముఖ కవి, కాళోజీ పురస్కార గ్రహీత డాక్టర్ అమ్మంగి వేణుగోపాల్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సభలో సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గ్రంథాన్ని ఆవిష్కరించారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, విద్యావేత్తలు ఆచార్య బాలకిష్టారెడ్డి, డాక్టర్ పోరెడ్డి రంగయ్య పాల్గొని సురవరం ప్రతాపరెడ్డి వ్యక్తిత్వాన్ని తమ ప్రసంగంలో కొనియాడారు. భాషా సాంస్కృతిక మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు గంటా జలంధర్ రెడ్డి, డాక్టర్ సురవరం కృష్ణవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఉస్మానియా తక్ష్ -2024 కార్యక్రమం

శిబిరాన్ని ప్రారంభిస్తున్న లక్ష్మణ్‌నాయక్

సుల్తాన్‌బజార్,ఏప్రిల్ 25: ఉస్మానియా యూనివర్సిటీ ఫౌండేషన్ వేడుకలు ఘనంగా నిర్వ హించామని సైఫాబాద్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. గురువారం మాసబ్ ట్యాంక్‌లోని సైఫాబాద్ సైన్స్ కళాశాలలో 107వ ఉస్మానియా ఫౌండేషన్ సందర్భంగా ఉస్మానియా తక్ష్-2024 కార్యక్రమంలో భాగంగా ఓపెన్ డే వేడుకలు,రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన వేడుకలను ప్రారంభించి, రక్త దాతలను అభినందించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవనీత, హాస్టల్స్ వైస్ ప్రిన్సిపాల్ వెంకట రమణ, ప్రొఫెసర్ విజయలక్ష్మి, కోటేశ్వర్‌రావు, డాక్టర్ ఛాయ, డాక్టర్ మీనాక్షి, జాస్మిన్ హన్నా, ఏ సత్యం, బాలక్రిష్ణ, డాక్టర్ అరవింద్, డాక్టర్ సీహెచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

హత్యా యత్నానికి పాల్పడిన రౌడీషీటర్ అరెస్ట్

అబిడ్స్, ఏప్రిల్ 25: యువకుడిపై హత్యా యత్నానికి పాల్పడిన రౌడీషీటర్ అతడి అనుచరులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్‌స్పెక్టర్ మహేశ్ గౌడ్ కథనం ప్రకారం. రౌడీషీటర్ సయ్యద్ అర్షద్ గోడేకిఖబర్ ప్రాంతంలో సల్మాన్ అనే యువకుడిని పిలిచాడు. అతడు రాక పోగా సయ్యద్ అర్షద్‌ను కోపంగా చూడటంతో అర్షద్ అతడిని చెంపపై కొట్టడంతో పాటు అతడి తండ్రి సయ్యద్ రసూల్‌ను పిలిచి వాగ్వాదానికి దిగాడు. కాగా సయ్యద్ అర్షద్, మహ్మద్ జహంగీర్, సయ్యద్ అష్ఫాక్‌లతో కలిసి మంగళ్‌హాట్ మార్కెట్ ప్రాంతానికి చేరుకుని సల్మాన్‌పై కత్తితో దాడి చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు

రైలు కిందపడి వ్యక్తి మృతి

తెలుగు యూనివర్సిటీ, ఏప్రిల్ 25: గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి మృతి చెందిన సంఘటన నాంపల్లి రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం...లకిడీకపూల్-ఖైరతాబాద్ రైల్వే స్టేషన్ల మధ్య ముంబాయి ఎక్స్‌ప్రెస్ రైలు కింద సుమారు 35-40సంవత్సరాల వ్యక్తి పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని ఉస్మానియా దవఖానకు తరలించి మార్చురీలో భద్రపరిచి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 9848349544 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఎంఐఎం ఎన్నికల ప్రచారం

ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్

మెహిదీపట్నం ఏప్రిల్ 25 కార్వాన్ ని యోజకవర్గంలో ని టోలిచౌకి, నానల్‌నగర్, గోల్కొం డ, లంగర్‌హౌస్ డివిజన్‌లలో గురువారం ఎంఐఎం పార్టీ హైదరాబాద్ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ తరపున కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్ పాల్గొన్నారు.

నాంపల్లిలో... గురువారం నాంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్,బహదూర్‌పురా ఎమ్మెల్యే మొబిన్‌తో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు.

సమీర్ వలీఉల్లాను కలిసిన నాయకులు

హైదరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సమీర్ వలీఉల్లాను గురువారం కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి సన్మానించారు. ఎబ్లాక్ అధ్యక్షుడు కూరాకుల కృష్ణ, నాయకులు ముంగి రఘుపాల్ రెడ్డి, ఆకుల చంద్రశేఖర్, వినోద్ సింగ్, గాజరె కృష్ణ, వెంకట కృష్ణ, హబీబ్ పాల్గొన్నారు.
–మెహిదీపట్నం ఏప్రిల్ 25

తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు

తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు ఉంటుందని సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. తెలంగాణ బాలత్సోవం ఆధ్వర్యంలో గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టీచర్స్ వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ బాలోత్సవం ఉపాధ్యక్షురాలు మమత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇంఫాక్ట్ ఫౌండేషన్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు, వాసిరెడ్డి అమర్‌నాథ్‌రెడ్డి, బాలోత్సవం అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు, సోమయ్య, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు. – చిక్కడపల్లి, ఏప్రిల్ 25

మహిళ ను వేధిస్తున్న వ్యక్తి పై కేసు

సుల్తాన్‌బజార్,ఏప్రిల్ 25: తనను వేధిస్తున్న వ